# జనరల్ స్టడీస్ (G2 - 2005 Held on 8.10.2005)

Prepp Your Personal Exams Guide

1. ఫిబ్రవరి 21, 1948 నాడు రాజ్యాంగ సదస్సుకు సమర్పించబడిన భారత ముసాయిదా రాజ్యాంగంలో ఉన్నవి.
   ఎ) 315 ఆర్టికళ్ళు, 8 షెడ్యూళ్ళు
   బి) 295 ఆర్టికళ్ళు, 8 షెడ్యూళ్ళు
   సి) 399 ఆర్టికళ్ళు, 10 షెడ్యూళ్ళు
   డి) 395 ఆర్టికళ్ళు, 10 షెడ్యూళ్ళు
2. పార్లమెంట్‌లో నామినేట్ చేయబడే సభ్యుల సంఖ్య?
   ఎ) 10
   బి) 12
   సి) 14
   డి) 20
3. 'న్యాయసమీక్ష' అనే అంశాన్ని భారత రాజ్యాంగం ఏ రాజ్యాంగం నుంచి గ్రహించిందంటే?
   ఎ) బ్రిటిష్ రాజ్యాంగం
   బి) యు.ఎస్.ఎ. రాజ్యాంగం
   సి) స్విస్ రాజ్యాంగం
   డి) కెనడా రాజ్యాంగం
4. జోనల్ కౌన్సిళ్ళు?
   ఎ) పాలనా సంస్థలు
   బి) సంప్రదింపు సంస్థలు
   సి) సలహా సంస్థలు
   డి) కార్యనిర్వాహక సంస్థలు
5. కింది వాటిలో రాజ్యాంగ ప్రతిపత్తి లేని సంస్థ ఏది?
   ఎ) ప్రణాళిక సంఘం
   బి) ఆర్థిక సంఘం
   సి) ఎన్నికల సంఘం
   డి) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
6. జాతీయాభివృద్ధి మండలి సభ్యత్వానికి సంబంధించి కింది వాటిలో వాస్తవం కానిది ఏది?
   ఎ) అందులో కొందరు క్యాబినెట్ మంత్రులు సభ్యులు
   బి) ముఖ్యమంత్రులందరూ అందులో సభ్యులు
   సి) ప్రణాళికా సంఘం సభ్యులందరూ అందులో సభ్యులు
   డి) కేంద్రపాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్‌లు అందరూ అందులో సభ్యులు
7. 'అఖిల భారత సర్వీసు' కానిది కింది వాటిలో ఏది?
   ఎ) ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్
   బి) ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్
   సి) ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్
   డి) ఇండియన్ మెడికల్ సర్వీస్
8. కింది వాటిలో ఏ రాష్ట్రంలో మిగిలిన రాష్ట్రాల కన్నా ఎక్కువ సార్లు రాజ్యాంగ అత్యవసర పరిస్థితి ప్రయోగించబడింది?
   ఎ) పాండిచ్చేరి
   బి) పంజాబ్
   సి) బీహార్
   డి) ఉత్తర ప్రదేశ్
9. సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తన బెంచీని ఏర్పాటుచేయని నగరం?
   ఎ) జబల్‌పూర్
   బి) ఎర్నాకులం
   సి) కటక్
   డి) లక్నో
10. భారతదేశంలో మొత్తం హైకోర్టుల సంఖ్య?
    ఎ) 18
    బి) 20
    సి) 22
    డి) 24
11. భారతదేశంలో శాసన మండళ్ళు కలిగి ఉన్న రాష్ట్రాలెన్ని?
    ఎ) 8
    బి) 5
    సి) 9
    డి) 12
12. రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుల సంఖ్య ఎంత?
    ఎ) 14
    బి) 13
    సి) 18
    డి) 21
13. భిన్నమైన దానిని గుర్తించండి?
    ఎ) డా. జాకీర్ హుస్సేన్
    బి) జ్ఞానీ జైల్‌సింగ్
    సి) నీలం సంజీవరెడ్డి
    డి) ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్
14. రెండు లోక్‌సభలకు స్పీకర్‌గా పని చేసినవారు కింది వారిలో ఎవరు?
    ఎ) బలరాం జక్కర్
    బి) హుకుమ్ సింగ్
    సి) బి.ఆర్. భగత్
    డి) జి.వి. మౌలాంకర్
15. పంచాయితీ రాజ్ వ్యవస్థలకు సంబంధించిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చింది ఎప్పటి నుంచి?
    ఎ) నవంబర్ 27, 1992
    బి) ఏప్రిల్ 25, 1993

సి) మార్చి 16, 1994

డి) జూన్ 18, 1995

16. 'అతి దారిద్ర్య సమూహం' అనే భావనను దారిద్ర్య తీవ్రతను అంచనా వేసేందుకు వాడింది?

ఎ) రెండవ పంచవర్ష ప్రణాళికలో

బి) నాల్గవ పంచవర్ష ప్రణాళికలో

సి) తొమ్మిదవ పంచవర్ష ప్రణాళికలో

డి) పదవ పంచవర్ష ప్రణాళికలో

17. 1990–91లో సోవియట్ యూనియన్ పతనమైనప్పుడు ఎగుమతుల్లో ఎంత శాతం నష్టాన్ని పొందాము?

ఎ) 62%

బి) 45%

సి) 40%

డి) 25%

18. ప్రస్తుతం ఉన్న వృద్ధి రేటుతో చైనా జనాభాను ఇండియా జనాభా ఏ సంవత్సరంలో అధిగమిస్తుంది?

ఎ) 2045లో

బి) 2030లో

సి) 2035లో

డి) 2015లో

19. భారతదేశంలో శ్రమ భాగస్వామ్యంలో మహిళల అనుపాతం ఎంత?

ఎ) 10%

బి) 20%

సి) 30%

డి) 40%

20. భిన్నమైన దాన్ని కనుక్కోండి?

ఎ) ఆదాయపు పన్ను

బి) భూమి శిస్తు

సి) దిగుమతి సుంకం

డి) కార్పొరేషన్ పన్ను

21. స్వర్ణజయంతి స్వరోజ్‌గార్ యోజనను దృష్టిలో పెట్టుకొని, భిన్నమైన దానిని కనుక్కోండి?

ఎ) IRDP

బి) DWCRA

సి) NRY

డి) TRYSEM

22. హరిత విప్లవం బాగా ప్రభావం చూసిన క్షేత్రం?

ఎ) నూనెగింజలు

బి) పప్పుధాన్యాలు

సి) వరి

డి) గోధుమ

23. భారత ఆర్థిక రంగంలో సేవల రంగం వాటా సుమారుగా?

ఎ) 42%

బి) 56%

సి) 62%

డి) 40%

24. ప్రభుత్వ రంగం సంస్థలు ఏ రంగంలో పారిశ్రామికోత్పత్తికి నూటికి నూరు శాతం దోహదం చేస్తున్నాయి?

ఎ) లిగ్నైట్

బి) అల్యూమినియం

సి) ముడి చమురు

డి) నేలబొగ్గు

25. 2001 జనాభా లెక్కల ప్రకారం, అధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో మూడవ స్థానంలో ఉన్న రాష్ట్రం?

ఎ) పశ్చిమ బెంగాల్

బి) రాజస్థాన్

సి) మహారాష్ట్ర

డి) బీహార్

26. 2003–04 ఎగ్జిమ్ పాలసీలో ప్రకటించిన ప్రకారం అప్పు పొందే అర్హత ఉన్న మంచి ఎగుమతిదారులకు 'గోల్డ్ కార్డు' పథకాన్ని ప్రకటించిన బ్యాంకు కింది వాటిలో ఏది?

ఎ) భారతీయ స్టేట్ బ్యాంకు

బి) భారతీయ రిజర్వ్ బ్యాంకు

సి) ఐ.డి.బి.ఐ. బ్యాంకు

డి) ఐ.సి.ఐ.సి.ఐ.

27. అంతర్జాతీయంగా పోల్చి చూస్తే, 2002 వరకు ప్రపంచంలోని మొదటి 15 ఋణగ్రస్థ దేశాలలో భారతదేశానిది ఎన్నో స్థానం?

ఎ) 15వ స్థానం

బి) 13వ స్థానం

సి) 8వ స్థానం

డి) 6వ స్థానం

28. 2002–03 సంవత్సరంలో భారతదేశం నమోదు చేసిన స్థూల దేశీయోత్పత్తి రేటు?

ఎ) 4%

బి) 6.2%

సి) 5.6%

డి) 4.5%

29. కింది దేశాలలో ఏ దేశం భారతదేశపు ఎగుమతుల అత్యధిక భాగం కలిగి ఉంది?

ఎ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు (యు.ఎస్.ఎ.)

బి) ఇంగ్లాండ్ (యు.కె)

సి) యునైటెడ్ అరబ్ ఎమిరెట్స (యు.ఎ.ఇ)

డి) జపాన్

30. మానవాభివృద్ధి నివేదిక–2000 ప్రకారం మానవాభివృద్ధి సూచి కల (హెచ్.డి.ఐ.) దృష్ట్యా ప్రపంచంలో భారతదేశపు స్థానం?

www.prepp.in

ఎ) 76

బి) 135

సి) 138

డి) 128

31. తాజ్‌మహల్‌ను వక్ఫ్ ఆస్తి అని ఈ మధ్యనే తీర్పు చెప్పిన న్యాయ స్థానం కింది వాటిలో ఏది?

ఎ) అలహాబాద్ హైకోర్టు

బి) లక్నో హైకోర్టు

సి) ఢిల్లీ హైకోర్టు

డి) భారత సుప్రీంకోర్టు

32. ఒక చెన్నై విద్యార్థి బంగారు పథకం సాధించిన 2005 జులైలో నిర్వహించబడిన 16వ అంతర్జాతీయ జీవశాస్త్ర ఒలింపియడ్ ఎక్కడ జరిగింది?

ఎ) ఇండియా

బి) పాకిస్థాన్

సి) ఫ్రాన్స్

డి) చైనా

33. జులై 2, 2005న మాస్కోలో ఒక శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు హూ జింటావోలు చేసిన ప్రక టన ఈ కింది వాటిలో ఏది?

ఎ) న్యూ వరల్డ్ ఆర్డర్–2005

బి) గ్లోబల్ విజన్ : 2005–20

సి) వరల్డ్ ఆర్డర్ ఇన్ ద 21 సెంచురీ

డి) విజన్–2020

34. జులై 2005లో తీవ్రమైన రాజకీయ సంక్షోభంలో కూరుకుపో యిన గ్లోరియా మకపాగల్ ఆరోయో ఏ దేశపు అధ్యక్షురాలంటే?

ఎ) ఫిలిప్పైన్స్

బి) మలేసియా

సి) థాయిలాండ్

డి) తైవాన్

35. భారత ప్రభుత్వ నిర్ణయానుసారం నాల్గవ ప్రవాసీ భారతీయ దివస్ జనవరి 7 – 9, 2006 ఎక్కడ నిర్వహించబడుతుంది?

ఎ) చెన్నై

బి) కోల్‌కతాచీ

సి) హైదరాబాద్

డి) బెంగుళూరు

36. మలయాళీ సినీ నటీ శీలా ఈ సంవత్సరం ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఆమె సహాయ నటిగా నటించిన ఏ సినిమాకు గాను ఈ పురస్కారం గెలుచుకుంది?

ఎ) అతిథి

బి) అకాలె

సి) మనసినక్కెరె

డి) ఎదో ఒరు స్వప్నం

37. జులై 8, 2005న ప్రధాని డా. మన్మోహన్ సింగ్‌కు ఆక్స్‌ఫర్డ్‌లో ప్రదానం చేసిన డిగ్రీ ఏది?

ఎ) అనరరీ డాక్టరేట్ ఇన్ సివిల్ లా

బి) ఆనరిస్ కాసా ఇన్ ఎకనామిక్స్

సి) డి.లిట్.ఇన్ గవర్నెన్స్

డి) ఆనరరీ డాక్టరేట్ ఇన్ కాన్స్టిట్యూషనల్ గవర్నమెంట్

38. G-8 దేశాల గ్రూపులో సభ్యత్వమున్న ఏకైక ఆసియా దేశం ఏది?

ఎ) చైనా

బి) ఇండియా

సి) ఇండోనేషియా

డి) జపాన్

39. ఇప్పటికే ప్రపంచ ప్రఖ్యాతి సాధించిన జె.కె.రౌలింగ్ హారీ పాటర్ సిరీస్‌లో ఈ మధ్యనే 15 జూలై, 2005న విడుదలైన పుస్తకం పేరే మిటి?

ఎ) హారీ పాటర్ అండ్ ది ఆర్డర్ ఆఫ్ ది ఫీనిక్స్

బి) హారీ పాటర్ అండ్ ది ఛేంబర్ ఆఫ్ సీక్రెట్స్

సి) హారీ పాటర్ అండ్ ది స్క్వైర్ టేల్స్

డి) హారీ పాటర్ అండ్ ది హాఫ్–బ్లడ్ ప్రిన్స్

40. గత పదేళ్ళ కాలంలో ప్రప్రథమంగా సుప్రీంకోర్టులో ఏర్పడిన ఖాళీలో న్యాయమూర్తిని నియమించేందుకు అమెరికా అధ్యక్షుడు జార్జ్.డబ్ల్యూ. బుష్ 20 జూలై 2005న కింది వారిలో ఎవరిని ఎన్నుకున్నాడు?

ఎ) ఆర్లెన్ స్పెక్టర్

బి) జాన్ జి. రాబర్ట్స్ Jr.

సి) సాండ్రా డే ఓ' కానర్

డి) జాన్ కెర్రీ Jr.

41. జులై 21, 2005న ప్రారంభమై లార్డ్స్ మైదానంలో కొనసాగు తున్న ప్రస్తుత 'యాషెస్' సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టుకు రికీ పాం టింగ్ స్కిప్పర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇంగ్లీష్ జట్టులో అతని ప్రత్యర్థి ఎవరు?

ఎ) కెవిన్ పీటర్‌సన్

బి) మైఖేల్ వాన్

సి) స్టీఫెన్ హెర్మిసన్

డి) సైమన్ జోన్స్

42. ఐక్య ప్రగతిశీల కూటమి (UPA) ప్రభుత్వం జులై 2005లో ప్రారంభమయ్యే వర్షాకాల పార్లమెంట్ సమావేశంలో నానావతి కమిషన్ రిపోర్టును సభ్యుల పరిశీలనకు పెట్టడానికి అంగీకరిం చింది. ఈ రిపోర్టు దేనికి సంబంధించిందంటే

ఎ) 1984 సిక్కు వ్యతిరేక సంక్షోభం

బి) బాబ్రీ మసీదు విధ్వంసం

సి) గోద్రా హత్యాకాండ

డి) రాజీవ్‌గాంధీ హత్య

43. దేశంలో సమాచార, సాంకేతిక విద్యారంగాన్ని దృఢతరం చేసేం

Prepp
Your Personal Exams Guide

దుకు జులై 19, 2005న నాస్కామ్ (NASSCOM) కింది జాతీయ సంస్థలలో దేనితో పరస్పర ఒప్పందం (MOU) కుదుర్చుకుంది?

ఎ) NCTE

బి) NCERT

సి) AICTE

డి) NAAC

44. ఆర్.బి.ఐ. మాజీ గవర్నర్ ఐ.జి. పటేల్ ఈ మధ్య న్యూయార్క్‌లో పరమపదించారు. ఆయన నిర్వహించిన ఉద్యోగ బాధ్యతలకు సంబంధించి కింది వాటిలో వాస్తవం కానిది ఏది?

ఎ) ఎం.ఎస్. యూనివర్సిటీ, బరోడాకు వైస్ చాన్స్‌లర్‌గా పని చేశారు.

బి) యు.ఎన్.డి.పి.కి డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు.

సి) లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు డైరెక్టర్‌గా పని చేశారు.

డి) ఐ.ఎమ్.ఎఫ్. (అంతర్జాతీయ ద్రవ్యనిధి)లో పని చేశారు.

45. ఈ మధ్య న్యూయార్క్‌లో సమావేశమై ఐక్యరాజ్యసమితి భద్రతా సమితిని గురించి చర్చించిన దేశాల కూటమి, జి-4గా కూడా పిలవబడేది, కింది వాటిలో ఏది?

ఎ) ఇండియా, చైనా, బ్రెజిల్, జపాన్

బి) ఇండియా, జర్మనీ, చైనా, బ్రెజిల్

సి) ఇండియా, జర్మనీ, చైనా, జపాన్

డి) ఇండియా, బ్రెజిల్, జర్మనీ, జపాన్

46. కింది జతలలో తప్పుగా జతపరచబడినది ఏది?

ఎ) ఎయిర్ చీఫ్ మార్షల్ – ఎస్.పి. త్యాగి

బి) నావికా దళాధిపతి – అరుణ్ ప్రకాశ్

సి) సైన్యాధిపతి – జె.జె.సింగ్

డి) ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ – హెచ్.జె.దొర

47. విద్యార్థుల ప్రయాణాన్ని సుగమం చేస్తూ ఈ మధ్య ఇ-వీసాలను జారీ చేయడం ప్రారంభించిన దేశం కింది వాటిలో ఏది?

ఎ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు (యు.ఎస్.ఎ)

బి) ఆస్ట్రేలియా

సి) చైనా

డి) యునైటెడ్ కింగ్‌డమ్ (యు.కె.)

48. ప్రస్తుతం భారతీయ పత్రికల్లో అత్యుత్సాహంగా ప్రచురిస్తున్న మేధకు ఉత్సాహాన్ని కలిగించే క్రీడ, పజిల్ సూడోకు ఏ దేశానికి చెందిన క్రీడంటే?

ఎ) థాయ్‌లాండ్

బి) కొరియా

సి) జపాన్ మూలం

డి) చైనా

49. భారతీయ స్టేట్ బ్యాంకు మార్చి 27, 2006న తన 200వ జన్మ దినం జరుపుకునేందుకు సన్నద్ధమైంది. 1806లో అది ప్రారంభించడినప్పుడు దాని పేరేమిటి?

ఎ) బ్యాంక్ ఆఫ్ కలకత్తా

బి) బ్యాంక్ ఆఫ్ ఢిల్లీ

సి) బ్యాంక్ ఆఫ్ బాంబే

డి) ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

50. గల్ఫ్‌లోని 7 అరబ్ ఎమిరేట్స్‌లో ఒక ఎమిరేట్‌కు చెందిన షేక్ సవుద్ బిన్ సకుర్ ఉల్ ఖాసిమి రాకుమారుడు జులై 2005లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డిని కలుసుకున్నారు. ఈ రాకుమారుడు ఏ ఎమిరేట్‌కు చెందినవాడు?

ఎ) రియాద్

బి) కువాయిట్

సి) రస్ అల్ ఖైయిమా

డి) దుబాయ్

51. ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దివసానికి భారతదేశం కింది వాటిలో దేనిని ముఖ్యాంశంగా పరిగణించింది?

ఎ) దారిద్ర్యం

బి) ఆరోగ్యం

సి) నిరక్షరాస్యత

డి) సమానత్వం

52. అత్యధిక ప్రత్యక్ష విదేశీ పెట్టుబడితో భారత దేశంలో నిర్మించ తలపెట్టిన ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కొరియన్ కంపెనీ పోస్కో (POSCO) తో పరస్పర ఒప్పందాన్ని (MOU) ఈ మధ్యనే కుదుర్చుకున్న రాష్ట్రం ఏది?

ఎ) తమిళనాడు

బి) ఒరిస్సా

సి) పశ్చిమ బెంగాల్

డి) చత్తీస్‌ఘడ్

53. భారతదేశ ప్రభుత్వం మంగోలియాలో స్థాపించిన ఏ సంస్థ ఈ మధ్యనే ఉలాన్ బటోర్‌లోని మంగోలియా విశ్వవిద్యాలయంతో విలీనం చేయబడింది?

ఎ) రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

బి) జవహర్‌లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

సి) ఇందిరాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సైన్సెస్

డి) అటల్ బిహారీ వాజ్‌పేయి స్కూల్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

54. ఈ మధ్య మారిషస్‌లో జరిగిన ఎన్నికల్లో ప్రధానమంత్రిగా ఎన్నికైనవారు కింది వారిలో ఎవరు?

ఎ) పాల్ బెరెంగర్

బి) అనిరుద్ జగన్నాథ్

సి) నవీన్ రాంగులామ్

డి) వీణా రాంగులామ్

55. జులై 4, 2005న ఫిలడెల్ఫియాలో నిర్వహించబడిన 33వ వరల్డ్ ఓపెన్ చెస్ ఈవెంట్‌లో భారతదేశపు 12వ గ్రాండ్ మాస్టర్‌గా

స్థానం పొందినవారు కింది వారిలో ఎవరు?

ఎ) సందీపన్ చందా

బి) అభిజిత్ కుంతె

సి) సప్తర్షి రాయ్ చౌదరి

డి) పంచనాథన్ మహేశ్ చంద్రన్

56. ఈ మధ్య జులై 2005లో దక్షిణ భారతదేశంలోని అతి పెద్ద గోశాల 'సత్యం శివం సుందరమ్ గోనివాస్'ను ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) తమిళనాడులో

బి) ఆంధ్రప్రదేశ్‌లో

సి) కర్ణాటకలో

డి) కేరళలో

57. ఈ మధ్య పశ్చిమ బెంగాల్‌లో రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఆరుగురు సభ్యులలో స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందిన సభ్యుడెవరు?

ఎ) అబనీ రాయ్

బి) అర్జున్ సేన్ గుప్త

సి) స్వపన్ సాధన్ బోస్

డి) బ్రిందా కారత్

58. రాజీవ్ గాంధి మానవ్ సేవా అవార్డ్–2004 ప్రధానం చేసేందుకు ఈ మధ్యనే ఎన్నుకోబడిన వారు కింది వారిలో ఎవరు?

ఎ) ఎం.ఎస్.యాదవ్

బి) జపుటువో అగామి

సి) వి.కె.దుగ్గల్

డి) నిరుపమా జోషి

59. జులై 2005లో గ్లెనెయాగిల్స్‌లో నిర్వహించబడిన జి–8 శిఖరాగ్ర సమావేశంలో మరో ఐదు పెద్ద వర్ధమాన దేశాలు కూడా పాల్గొన్నాయి. ఈ ఐదు దేశాల్లో ఏది ఈ సమావేశంలో పాల్గొనని వర్ధమాన దేశం?

ఎ) ఇండియా

బి) దక్షిణ ఆఫ్రికా

సి) మెక్సికో

డి) పాకిస్థాన్

60. ఇంటర్నెట్ ప్రసారాల ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయంలో జరిగే ప్రతి కదలికను ప్రత్యక్షంగా బాహ్య ప్రపంచానికి అందుబాటులోకి తెచ్చిన భారతదేశపు ప్రథమ ముఖ్యమంత్రి?

ఎ) బుద్ధదేవ్ భట్టాచార్య

బి) ఊమెన్ చాండీ

సి) వసుంధరా రాజే సింధియా

డి) తరుణ్ గోగోయ్

61. దిగువ అక్షర క్రమాన్ని పూరించే అక్షరాన్ని కనుక్కోండి?

D J P V B H?

ఎ) N

బి) Q

సి) K

డి) S

62. దిగువ అక్షరమాలను పూరించేందుకు సరైన అక్షరగుచ్ఛముల జత ఏది?

AGMS agms? ?

ఎ) ABCD abcd

బి) abcd ABCD

సి) BHNT bhnt

డి) bhnt BHNT

63. కింది సంఖ్యల వరుసను పూరించగల సంఖ్యను కనుక్కోండి?

905, 576, 329, 247, ?

ఎ) 131

బి) 82

సి) 164

డి) 118

64. భిన్నమైనదేదో కనుక్కోండి?

ఎ) EAT

బి) HAT

సి) RAT

డి) BAT

65వ ప్రశ్న నుంచి 97వ ప్రశ్నలకు సూచనలు: **XEROX CO-PY OF BILL WAS SENT** అనే వాక్యాన్ని రహస్య భాషలో **ZGTQZ EQRA QH DKNN YCU UGPV** అని పేర్కొనబడింది. దీని ఆధారంగా కింది పదాలకు కోడ్‌ను కనుక్కోండి.

65. WORD

ఎ) YPTF

బి) YQTF

సి) YQSE

డి) YQTE

66. BLIST

ఎ) DNKOV

బి) DNKUQ

సి) DNKVU

డి) DNKUV

67. CLOSE

ఎ) ENQUG

బి) ENQVG

సి) EQNUG

డి) ENOUG

68. DRIVER=76, TRUCK=73 అయితే MOPED ఎంతవుతుంది?

ఎ) 45

బి) 49

సి) 53

డి) 59

69. భిన్నమైనదేదో కనుక్కోండి?

ఎ) HOLDS

బి) TAB

సి) POT

డి) LEVEL

70. 8×9 = 2724, 4×2 = 612, 7×3 = 921 అయినట్లయితే 6×8 = ?

ఎ) 1224

బి) 2418

సి) 1824

డి) 1215

71. ఒకవేళ – అంటే ×, × అంటే +, + అంటే ÷, ÷ అంటే –, అయినట్లయితే

40 × 12 + 3 – 6 ÷ 60 విలువ ఎంత?

ఎ) 44

బి) 7

సి) 4

డి) 56

72. ఒక కుటుంబంలో A, B, C, D, E, F అనే ఆరుగురు సభ్యులున్నారు. Fకు C సోదరి, E భర్తకు B సోదరుడు. D (అనే అతను) A తండ్రి, F తాత. సమూహంలో ఇద్దరు తండ్రులు, ముగ్గురు సోదరులు, ఒక తల్లి ఉన్నారు. కింది సమూహాల్లో సోదరుల సమూహం ఏది?

ఎ) ABF

బి) ABC

సి) ABD

డి) BFC

73. ASTOUNDER అనే పదం నుంచి ఒక్కొక్క అక్షరాన్ని ఒక సారే ఉపయోగించి, అక్షర క్రమాన్ని మార్చకుండా ఎన్ని భిన్నమైన పదాలను చేయవచ్చు?


ఎ) ఒకటి

బి) రెండు

సి) మూడు

డి) నాలుగు

**74వ ప్రశ్న నుంచి 78వ ప్రశ్న వరకు సూచనలు: ఈ చిత్రంలోని వృత్తం కాలేజీ ప్రొఫెసర్లను, త్రికోణం శస్త్ర చికిత్సా నిపుణులను, దీర్ఘ చతురస్రం వైద్య నిపుణులను సూచిస్తుంది. దీని ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు కనుక్కోండి.**




74. శస్త్ర చికిత్సా నిపుణులు కూడా అయినటువంటి కాలేజీ ప్రొఫెసర్లను ఏది సూచిస్తుందంటే?

ఎ) A

బి) B

సి) C

డి) D

75. కాలేజీ ప్రొఫెసర్లు కాకుండా, వైద్య నిపుణులు కూడా అయినటువంటి శస్త్ర చికిత్సా నిపుణులను ఏది సూచిస్తుందంటే?

ఎ) X

బి) Y

సి) Z

డి) D

76. వైద్య నిపుణులు కూడా అయినటువంటి కాలేజీ ప్రొఫెసర్లను ఏది సూచిస్తుందంటే?

ఎ) Y

బి) Z

సి) X

డి) A

77. 'B' దేనిని సూచిస్తుందంటే?

ఎ) వైద్య నిపుణులు కాని కాలేజీ ప్రొఫెసర్లను

బి) శస్త్ర చికిత్సా నిపుణులు కూడా అయినటువంటి కాలేజీ ప్రొఫెసర్లను

సి) వైద్య,శస్త్ర చికిత్సా నిపుణులు కాని కాలేజీ ప్రొఫెసర్లు

డి) కాలేజీ ప్రొఫెసర్లు లేదా శస్త్ర చికిత్సా నిపుణులు కూడా కాని వైద్య నిపుణులను

78. 'C' దేనిని సూచిస్తుందంటే?

ఎ) కాలేజీ ప్రొఫెసర్లను

బి) వైద్య నిపుణులను

సి) శస్త్ర చికిత్సా నిపుణులను

డి) వైద్య, శస్త్ర చికిత్సా నిపుణులను

**కింది సమాచారాన్ని చదివి 79 నుంచి 81 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోండి?**

**A, B, C, D అనే నలుగురు మిత్రులు 12వ క్లాసు చదువుతున్నారు. A, B హిందీలో తెలివైన వారే కాని ఇంగ్లీషులో మాత్రం వీక్. A, C సంస్కృతంలో తెలివైన వారే కాని లెక్కల్లో మాత్రం వీక్. C, D ఇంగ్లీష్‌లో తెలివైనవారే కారే భూగోళశాస్త్రంలో వీక్. D, B లెక్కల్లోనూ, సంస్కృతంలో కూడా తెలివైనవారే.**

79. హిందీలో తెలివిగల, లెక్కల్లో వీక్ అయిన పిల్లవాడు ఎవరు?

ఎ) A

బి) C

సి) D

డి) B

Prepp Your Personal Exams Guide

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

80. ఇంగ్లీషులోనూ సంస్కృతంలో కూడా తెలివైన పిల్లల జంట ఏది?

ఎ) A, C

బి) A, D

సి) C, D

డి) D, B

81. కింది వ్యాఖ్యలలో ఏ వ్యాఖ్య ఖచ్చితంగా వాస్తవం?

ఎ) C, D ఇంగ్లీషులోనూ, హిందిలోను కూడా తెలివైనవారు

బి) నలుగురు అబ్బాయిలూ సంస్కృతంలో తెలివైన వారే

సి) A భూగోళశాస్త్రంలోనూ, హిందీలోనూ, సంస్కృతంలోనూ కూడా తెలివైనవాడు.

డి) C లెక్కల్లోనూ, హిందీలోనూ, భూగోళంలోనూ కూడా వీకే

**82 నుంచి 84 వరకూ గల ప్రశ్నలు కింది అక్షరమాలపై ఆధారపడినవి:**

MNMNNMMNMNMMMUUMNMNN MMMN

82. ముందు N కలిగి, తర్వాత M కలిగిన Mలు ఎన్ని ఉన్నాయి?

ఎ) 1

బి) 2

సి) 3

డి) 4

83. ముందూ, వెనకా N కలిగి ఉన్న N లు ఎన్ని ఉన్నాయి?

ఎ) 1

బి) 2

సి) లేనే లేదు

డి) 3

84. ముందూ, వెనకా M కలిగి ఉన్న M లు ఎన్ని ఉన్నాయి?

ఎ) 1

బి) 2

సి) లేనే లేదు

డి) 3

**ఈ కింది సమాచారాన్ని చదివి 85 నుంచి 88 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోండి?**

**రాము ఉత్తరంగా 2 కి.మీ. నడిచి తన కుడివైపుకు తిరిగి మరో 4కి.మీ. నడిచాడు. మళ్ళీ తన కుడి వైపుకు తిరిగి 4 కి.మీ. నడిచి మళ్ళీ తన కుడి వైపుకు తిరిగి మరో 4 కి.మీ. నడిచాడు. ఇక్కడ రాము తన కెదురుగా వస్తున్న రాధను కలిశాడు. వాళ్ళిద్దరూ అక్కడ ఆగారు.**

85. మొదటి టర్న్ తీసుకున్న తర్వాత రాము ఏ దిశలో వెళ్ళాడు?

ఎ) దక్షిణం

బి) ఉత్తరం

సి) పశ్చిమం

డి) తూర్పు

86. ఒక వేళ బయలుదేరిన చోటును 'A'గానూ, చివరన చేరిన చోటును 'B'గానూ అనుకుంటే, ఈ పాయింట్ల మధ్యదూరం ఎంత?

ఎ) 2 కి.మీ.

బి) 10 కి.మీ.

సి) 6 కి.మీ.

డి) 8 కి.మీ.

87. రాధ ఏ దిశ నుంచి వచ్చింది?

ఎ) తూర్పు

బి) పశ్చిమం

సి) దక్షిణం

డి) నైరుతి

88. రెండవ టర్న్ తీసుకున్న తర్వాత, రాము ఏ దిశలో నడిచాడు.

ఎ) ఆగ్నేయం

బి) పశ్చిమం

సి) దక్షిణం

డి) ఉత్తరం

89. గళ్ళలో ప్రశ్నార్థకం ఉన్నచోట వచ్చే అంకె, అక్షరాలు గల గడి ఏది?

| | | | |
|---|---|---|---|
| 1 | J | 16 | ? |
| M | 4 | F | ? |

ఎ) B / 3

బి) C / 9

సి) A / 64

డి) P / 10

90. నీరు ఆహారమైనట్లయితే, ఆహారం చెట్లు అయినట్లైతే, చెట్లు ఆకాశం అయినట్లైతే, ఆకాశం గోడ అయినట్లైతే కింది వాటిలో దేనికి పండ్లు కాస్తాయి?

ఎ) ఆకాశం

బి) నీరు

సి) గోడ

డి) చెట్లు

91. మగధ సామ్రాజ్యపు ప్రాచీనతమ రాజధాని ఏది?

ఎ) రాజగృహ

బి) పాటలీగ్రామ్మ

సి) కోసల

డి) నలంద

92. శ్రీ రాముని రూపచిహ్నంతో ఒక అంగుళం వ్యాసం గల వెండి నాణేన్ని జారీ చేసిన భారతదేశపు ఒకే ఒక రాజు కింది వారిలో ఎవరు?

ఎ) చంద్రగుప్త మౌర్యుడు

బి) శ్రీ కృష్ణదేవరాయలు

సి) అక్బర్

డి) షేర్షా సూరి

93. మౌర్యుల ఆస్థానంలో మెగస్తనీస్ తర్వాత చేరినది ఎవరు?

ఎ) యాంటియోకస్

బి) మాగస్

సి) టోలమీ

డి) డెమియకోస్

94. చరిత్రలో 'నానా సాహెబ్'గా పేరొందిన పీష్వా కింది వారిలో ఎవరు?

ఎ) బాలాజీ బాజీరావు

బి) బాజీరావు I

సి) బాజీరావు

డి) మాధోరావు

95. క్రీ.శ. 1834లో జేమ్స్ ప్రిన్సెస్ బ్రాహ్మీ లిపిలో గల శాసనాన్ని విశదపర్చిన ఫలితంగా ప్రాచుర్యాన్ని సంతరించుకున్నవారు. కింది వారిలో ఎవరు?

ఎ) చంద్రగుప్త మౌర్యుడు

బి) అశోకుడు

సి) అజాతశత్రువు

డి) గౌతమీపుత్ర శాతకర్ణి

96. బీరారు రాజ్యాన్ని స్థాపించిన వంశజులు?

ఎ) బరీద్‌షాహీలు

బి) అదిల్‌షాహీలు

సి) ఇమద్‌షాహీలు

డి) నిజాంషాహీలు

97. భారతదేశంలో డచ్ ఈస్టిండియా కంపెనీ వారి ప్రదేశాలకు ముఖ్యాలయం ఏది?

ఎ) నాగపట్టణం

బి) మసుల

సి) కడలూరు

డి) పోర్టో నోవో

98. విజయనగర సామ్రాజ్య స్థాపకులైన హరిహర, బుక్కరాయల తండ్రి సంగమ?

ఎ) ఒక హోయసళ రాజు

బి) ఒక కాకతీయ రాజు

సి) ఒక యాదవ రాజు

డి) ఒక వేంగీ చాళుక్య వంశజుడైన రాజు

99. రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి ముందు కాకతీయులు ఎవరికి సామంతులు?

ఎ) దేవగిరి యాదవులకు

బి) వేంగీ చాళుక్యులకు

సి) ద్వారసముద్రం హోయసళులకు

డి) కళ్యాణి చాళుక్యులకు

100. మహారాజా రంజిత్ సింగ్ స్థాపించిన సిక్కు రాజ్యానికి రాజధాని ఏది?

ఎ) ముల్తాన్

బి) లాహోర్

సి) పెషావర్

డి) అమృత్‌సర్

101. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించిన సమయంలో వైస్రాయిగా ఉన్నవారు కింది వారిలో ఎవరు?

ఎ) కర్జన్ ప్రభువు

బి) రిప్పన్ ప్రభువు

సి) డఫరిన్ ప్రభువు

డి) లిట్టన్ ప్రభువు

102. జూన్ 1942లో రాష్ బిహారీ బోస్ ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్ అధ్యక్షునిగా ఎన్నికైనది ఎక్కడ?

ఎ) బ్యాంకాక్‌లో

బి) సింగపూర్‌లో

సి) రంగూన్‌లో

డి) టోక్యోలో

103. ప్రప్రథమంగా 1906లో భారత జాతీయ కాంగ్రెస్ ధ్యేయం 'స్వరాజ్యం' అని అన్నది కింది వారిలో ఎవరు?

ఎ) గోపాలకృష్ణ గోఖలే

బి) బాలగంగాధర్ తిలక్

సి) సర్ ఫిరోజ్ షా మెహతా

డి) దాదాబాయి నౌరోజీ

104. స్వరాజ్య పార్టీ డిసెంబర్ 31, 1922లో స్థాపించబడింది? దాని స్థాపక అధ్యక్షులెవరు?

ఎ) మోతీలాల్ నెహ్రూ

బి) సి. రాజగోపాలాచారి

సి) చిత్తరంజన్ దాస్

డి) జయప్రకాశ్ నారాయణ్

105. కాకోరీ కుట్ర కేసులో ఉన్న కింది నలుగురు విప్లవకారుల్లో ముగ్గుర్ని ఉరి తీశారు. ఉరి తప్పించుకున్నవాడెవరో కనుక్కోండి.

ఎ) సచీంద్రనాథ్ సన్యాల్

బి) రోషన్ సింగ్

సి) రాంప్రసాద్ బిస్మిల్

డి) అష్ఫఖుల్లా ఖాన్

106. 'గదర్' పత్రిక నవంబర్ 1, 1913లో ప్రారంభమైంది. అది ఏఏ భాషల్లో ప్రచురితమైంది?

ఎ) గుర్ముఖి, ఇంగ్లిష్

బి) ఉర్దూ, గుర్ముఖి

సి) హిందీ, ఉర్దూ

డి) ఇంగ్లిష్, హిందీ

107. లండన్‌లో జరిగిన కింది రౌండ్ టేబుల్ సమావేశాల్లో ప్రఖ్యాతి గాంచిన జాతీయ సాహిత్యకారులు సరోజినినాయుడు, మహమ్మద్ ఇక్బాల్ పాల్గొన్న సమావేశం ఏది?

ఎ) ప్రథమ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

బి) ద్వితీయ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

సి) తృతీయ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

డి) ప్రథమ, ద్వితీయ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లు

108. 1876లో కలకత్తాలో స్థాపించబడి, అటు తర్వాత బెంగాల్‌లో గొప్ప రాజకీయ శక్తిగా మారిన ఇండియన్ అసోసియేషన్ స్థాపకుడెవరు?

ఎ) దేవేంద్రనాథ్ ఠాగోర్

బి) కేశవ్ చంద్రసేన్

సి) రాష్ బిహారీ బోస్

డి) సురేంద్రనాథ్ బెనర్జీ

109. ఆగ్నేసియాలోని ఏకైక జలాంతర్గామి ప్రదర్శనశాల ఎక్కడ ఉంది?

ఎ) చిట్టగాంగ్

బి) సింగపూర్

సి) విశాఖపట్నం

డి) కౌలాలంపూర్

110. కింది ఖండాల జతల్లో ఏ జత ఖండాలు దాదాపుగా పరిపూర్ణమైన జిగ్‌సా పూరకాలుగా కన్పిస్తాయి?

ఎ) దక్షిణ అమెరికా, ఆఫ్రికా

బి) ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా

సి) ఆఫ్రికా, ఆసియా

డి) ఆసియా, ఐరోపా

111. డోవర్ జలసంధి వేరుపరిచేది?

ఎ) ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లను

బి) ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లను

సి) స్పెయిన్, మొరాకోలను

డి) ఆస్ట్రేలియా, టాస్మేనియాలను

112. కింది వాటిలో సెంట్రల్ అమెరికన్ దేశం కానిదేది?

ఎ) పోర్టోరికో

బి) గ్వాటెమాలా

సి) నికరాగ్వా

డి) హోండురాస్

113. సౌర వ్యవస్థలో అన్నింటి కన్నా వెలుపల మండలంలో తిరిగే గ్రహం ఏది?

ఎ) యురేనస్

బి) ప్లూటో

సి) నెప్ట్యూన్

డి) శని

114. విక్టోరియా సరస్సుచే సంధానం చేయబడిన మూడు ఆఫ్రికా దేశాలు?

ఎ) ఇథియోపియా, కెన్యా, అంగోలా

బి) టాంజానియా, సూడాన్, జైరీ

సి) కెన్యా, మొజాంబిక్, ఉగాండా

డి) టాంజానియా, కెన్యా, ఉగాండా

115. ఐక్య ప్రగతిశీల కూటమి (UPA) ప్రభుత్వ కనీస ఉమ్మడి కార్యక్రమం ప్రకారం కింది రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం ''జనన రేటు అధికంగా గల రాష్ట్రం''గా గుర్తించబడలేదు?

ఎ) ఉత్తరప్రదేశ్

బి) బీహార్

సి) ఆంధ్రప్రదేశ్

డి) రాజస్థాన్

116. ఆది మహాదేవుని దేవాలయం జన్మస్థానమైన భారతదేశపు నది ఏది?

ఎ) కృష్ణ

బి) గోదావరి

సి) మహానది

డి) నర్మద

117. భారతదేశంలో ఒక అత్యంత జీవవైవిధ్యం గల ప్రాంతం (Hot spot) కింది వాటిలో ఏది?

ఎ) పశ్చిమకనుమలు

బి) సుందర్‌బన్‌లు

సి) కాశ్మీర్

డి) తూర్పుకనుమలు

118. రూర్కేలా ఉక్కు కర్మాగారాన్ని ఏ నది ఒడ్డున నిర్మించారు?

ఎ) భద్ర

బి) బ్రాహ్మణి

సి) భీమ

డి) మహానది

119. ప్రఖ్యాత చెంఘిస్ ఖాన్ లడక్‌లో ఏ కనుమదారిని ఉపయోగించుకున్నట్లుగా చెప్పబడింది?

ఎ) ఖైబర్ కనుమ

బి) రోహతంగ్ కనుమ

సి) జోజిలా కనుమ

డి) బాలాలక్సా కనుమ

120. 'దమ్మి' అనే పదం ఏ క్రీడకు సంబంధించినది?

ఎ) వాలీబాల్

బి) బ్రిడ్జ్

సి) బ్యాడ్మింటన్

డి) చెస్

121. కింది వ్యాఖ్యల్లో ఏది సత్యం?

ఎ) సూర్యుడు భ్రమించడు

బి) భూమి వలెనే సూర్యుడు కూడా భ్రమిస్తాడు

సి) సూర్యునిలోని వివిధ భాగాలు వివిధ సమయాల్లో వివిధ కాలాల పాటు భ్రమిస్తాయి

డి) సూర్యుడు ఒక మొత్తంగా, 270 రోజులకు ఒకసారి భ్రమిస్తాడు

Prepp
Your Personal Exams Guide

122. బాగా పండిన అరటిపండులో ఉండే గంజి, చక్కెరలు ఏ ఏ పాళ్ల లో ఉంటాయి?
ఎ) గంజి 20 శాతం, చక్కెర 20 శాతం
బి) గంజి 1 శాతం, చక్కెర 20 శాతం
సి) గంజి 60 శాతం, చక్కెర 30 శాతం
డి) గంజి 20 శాతం, చక్కెర 9 శాతం

123. 'కాంటూర్ సర్వే' అనేది దేన్ని కొలిచేందుకు ఉపయోగిస్తారంటే...
ఎ) పర్వతాల పరిమాణాన్ని
బి) నదీ పరివాహక ప్రదేశాల విస్తీర్ణాన్ని
సి) ఆనకట్టల్లో నీటి పరిమాణాన్ని
డి) మహా సముద్రాల లోతును

124. టమోటో పండ్లకు వాటి రంగు ఎలా వస్తుందంటే?
ఎ) యాంతోసియానిన్స్ వల్ల
బి) ఫ్లేవనోల్స్ వల్ల
సి) ఫ్లేవాన్స్ వల్ల
డి) కెరోటినాయిడ్స్ వల్ల

125. ఉరుముల వాన కురిసే సమయంలో పడే పిడుగు దాని చుట్టు పక్కల గాలిని ఏ మేరకు వేడెక్కిస్తుంది?
ఎ) 30,000°C
బి) 30,000°F
సి) 54,000°C
డి) 56,000°F

126. సాగు చేసేందుకు అనువు కాకుండా వాటంతట అవే పొలాల్లో పెరిగి ఆహారంగా ఉపయోగపడే పుట్టగొడుగుల జంట కింది వాటిలో ఏది?
ఎ) బటన్ పుట్టగొడుగులు, మిల్క్‌కాప్ పుట్టగొడుగులు
బి) వరి గడ్డి పుట్టగొడుగులు, పెన్నీబన్ పుట్టగొడుగులు
సి) మిల్క్‌కాప్ పుట్టగొడుగులు, పెన్నీబన్ పుట్టగొడుగులు
డి) బటన్ పుట్టగొడుగులు, పెన్నీబన్ పుట్టగొడుగులు

127. చాంద్రమాన మాసంలో ఎన్ని రోజులుంటాయి?
ఎ) 28 రోజులు
బి) 29 రోజులు
సి) 30 రోజులు
డి) 31 రోజులు

128. 'తాడు రక్తం' అంటే ఏమిటి?
ఎ) కూతుళ్లకు తండ్రి దానం చేసే రక్తం
బి) కృత్రిమ రక్తం
సి) గుండె కాండకణాల నుంచి వృద్ధి చేయబడిన రక్తం
డి) మాయ కాండకణాల నుంచి వృద్ధి చేయబడిన రక్తం

129. నిస్తంత్రీ ఇంటర్‌నెట్ సంధానంలో మొత్తం నగరాన్ని సంధానం చేసుకోవడంలో ఈ లోపల దేశంలోని ఇతర నగరాలన్నింటి కన్నా ముందున్న నగరం ఏది?
ఎ) బెంగుళూరు
బి) మైసూరు
సి) వల్సాడ్
డి) కొచ్చి

130. నాటికల్ కొలత దేన్ని కొలవడానికి ఉపయోగిస్తారంటే?
ఎ) సముద్రాల ఉపరితల దూరాన్ని
బి) సముద్రాల లోతును
సి) నదుల, సముద్రాల ఉపరితల దూరాన్ని
డి) సముద్రాల, నదుల ఉపరితల దూరాన్ని, లోతునూ

131. రోగ చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని త్వరిత గతిన రికార్డు చేసేందుకు రోగి చేయిలో నాటడానికి అనుమతించబడిన బియ్యపుగింజ పరిమాణం గల ఎలక్ట్రానిక్ పరికరం కింది వాటిలో ఏది?
ఎ) ఇ-చిప్
బి) వెరిచిప్
సి) మెడిటెల్
డి) ఇ-డయాగ్నో

132. రోమన్ సంఖ్య XXXని అరబిక్ అంకెల్లో 30గా వ్యక్తీకరిస్తాం. 100కు రోమన్ సంఖ్య ఏది?
ఎ) LX
బి) LD
సి) C
డి) M

133. కాస్మిక్ కిరణాలు?
ఎ) ఎలక్ట్రో మాగ్నటిక్ తరంగాలు
బి) చంద్రుని నుంచి వెలువడే కిరణాలు
సి) అతి ఎక్కువ తరంగదైర్ఘ్యాలు గల ఎలక్ట్రో మాగ్నటిక్ తరంగాలు
డి) అతి తక్కువ తరంగదైర్ఘ్యాలు గల ఎలక్ట్రో మాగ్నటిక్ తరంగాలు

134. ''కాంతి కాలుష్యం'' అంటే ఏమిటి?
ఎ) రాత్రివేళల పెద్ద పెద్ద నగరాలను ఆవహించి ఉండే కాంతి పుంజం
బి) క్లోరోఫ్లోరోకార్బన్ల వల్ల కలుషితమైన కాంతి
సి) హైమాస్ట్ లైట్ల వల్ల వెలువడే కాంతి
డి) ఆవిర్లు పుట్టిస్తూ వెలువడే కొవ్వొత్తుల కాంతి

135. జన్యుమార్పిడి గల జీవ కణసముదాయాన్ని కలిగి ఉండటంలో ప్రపంచ మొత్తంపై గుత్తాధిపత్యం గల బహుళ జాతీయ కంపెనీ మొన్సాంటో(Monsanto) ఏ దేశానికి చెందిందంటే?
ఎ) జర్మనీ
బి) ఫ్రాన్స్
సి) ఇటలీ
డి) అమెరికా సంయుక్త రాష్ట్రాలు (యూఎస్ఏ)

Prepp
Your Personal Exams Guide

136. ఏ వస్తువైనా ఎక్కువ బరువు తూగేది?

ఎ) గాలిలో

బి) నీటిలో

సి) ఉదజనిలో

డి) శూన్యంలో

137. రోదసీ యాత్రికునికి బాహ్య రోదసీ ఎలా కన్పిస్తుందంటే?

ఎ) తెల్లగా

బి) నల్లగా

సి) నీలం రంగులో

డి) పసుపు రంగులో

138. భారీ యంత్రాల్లో కందెనగా కింది వాటిలో దేన్ని వాడతారు?

ఎ) గ్రాఫైట్

బి) బాక్సైట్

సి) సల్ఫర్

డి) భాస్వరం

139. కంప్యూటర్ విషయంలో ఎన్ని బిట్లు ఒక బైట్‌కు సమానం?

ఎ) 4 బిట్లు

బి) 12 బిట్లు

సి) 8 బిట్లు

డి) 16 బిట్లు

140. ఒక నిర్దిష్ట పరిమాణం గల నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే దాని పరిమాణం?

ఎ) క్రమంగా పెరుగుతుంది

బి) క్రమంగా తగ్గుతుంది

సి) పెరిగి, తర్వాత తగ్గుతుంది

డి) తరిగి, తర్వాత పెరుగుతుంది

141. సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింటింగ్, డయగ్నోస్టిక్స్ (CD FD) ఎక్కడ ఉంది?

ఎ) బెంగుళూరు

బి) హైదరాబాద్

సి) న్యూఢిల్లీ

డి) జంషెడ్‌పూర్

142. కూరగాయల్లో లభించని విటమిన్?

ఎ) B

బి) C

సి) D

డి) E

143. కృత్రిమ గర్భోత్పత్తికి ఉపయోగించి రేతస్సును ఎక్కడ భద్రపరుస్తారంటే?

ఎ) ద్రవ నత్రజనిలో

బి) మంచుగడ్డలో

సి) ద్రవ ఆక్సిజన్‌లో

డి) ద్రవ కార్బన్‌డయాక్సైడ్‌లో

144. కింది వాటిలో దేని ద్వారా పోలియో వైరస్ మానవ శరీరంలోకి ప్రవేశిస్తుంది?

ఎ) దోమకాటు ద్వారా

బి) నల్లికాటు ద్వారా

సి) శ్వాస ద్వారా

డి) కలుషిత ఆహారం, నీరు ద్వారా

145. చెమట ఎక్కువగా ఎప్పుడు పోస్తుందంటే?

ఎ) ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండి పొడిగాలి ఉన్నప్పుడు

బి) ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండి తేమగాలి ఉన్నప్పుడు

సి) ఉష్ణోగ్రత తక్కువగా ఉండి తేమగాలి ఉన్నప్పుడు

డి) ఉష్ణోగ్రత తక్కువగా ఉండి పొడిగాలి ఉన్నప్పుడు

146. ఆమ్లాలు అన్నింటిలో తప్పనిసరిగా ఉండే మూలకం?

ఎ) గంధకం

బి) ఉదజని

సి) క్లోరిన్

డి) ఆక్సిజన్

147. ప్రపంచ ప్రప్రథమ పర్యావరణానుకూలమైన హోటల్ 'ఆర్కిడ్' ఎక్కడ ఉంది?

ఎ) చెన్నై

బి) ఢిల్లీ

సి) ముంబై

డి) బెంగుళూరు

148. ఏ వ్యవస్థకు చెందిన వెబ్‌సైట్‌లోనైనా ప్రారంభ పరిచయ వెబ్ పేజీని ఏమంటారు?

ఎ) హోమ్-పేజ్

బి) వెబ్-సైట్

సి) పోర్టల్

డి) ఇన్‌టెల్

149. ఏ శాస్త్రీయ పరిశోధనకుగాను సి.సి.ఎం.బి. శాస్త్రజ్ఞుడు డా. రమేశ్ వి. సొంతి 2004 సంవత్సరపు ప్రతిష్ఠాత్మకమైన శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డును పొందారు?

ఎ) పప్పుధాన్యాల మొక్కల్లో రోగకారక వ్యాధి జనకం

బి) బంగాళదుంపల రకాల్లో రక్షణ కల్పన

సి) వ్యాధి జనక రోగాల నుంచి వరి మొక్కల్లో రక్షణ కల్పన

డి) గోధుమ మొక్కల్లో వ్యాధిజనక రోగాల నుంచి రక్షణ కల్పన

150. ప్రపంచంలోని అత్యంత విషపూరితమైన ఉభయచరాల్లో ఒకటి అయినది కింది వాటిలో ఏది?

ఎ) రాటిల్ స్నేక్

బి) బ్లూడార్ట్ మండూకం

సి) ఆకుపచ్చ తాబేల్

డి) స్పెర్మ్ వేల్

Prepp Your Personal Exams Guide